ఏడో రోజూ 'ప్రజా పాలన' దరఖాస్తుల స్వీకరణ

మహదేవపూర్(కాటారం)/రేగొండ/కాళేశ్వరం/టేకుమట్ల/గణపురం/చిట్యాల/గోవిందరావుపేట/వెంకటాపురం (నూ)/ మంగపేట/వెంకటాపూర్, జనవరి 5 : ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలు కోసం చేపట్టిన అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ ఏడో రోజు శుక్రవారం ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో కొనసాగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు, నోడల్ అధికారులు పలు గ్రామాలను సందర్శించగా, ప్రత్యేకాధికారులు దరఖాస్తుల స్వీకరణను పర్యవేక్షించారు. ఇందులో భాగంగా మహదేవపూర్, కాటారం మండల కేంద్రాలతో పాటు పలు గ్రామాల్లో అభయ హస్తం దరఖాస్తులను స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు స్వీకరించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు శ్రీపతి బాపు, నాగుల లక్ష్మారెడ్డి, జీపీ కార్యదర్శులు అంగోత్ సమ్మయ్య, అంజలిరెడ్డి, దామోదర్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు , ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. సూరారం జీపీ ఆవరణలో మెడికల్ క్యాంప్ నిర్వహించి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు రామారావు, సముద్రాల విజయ్‌కుమార్, మషూక్ అలీ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అలాగే కాళేశ్వరంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో దరఖాస్తులు స్వీకరించగా స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. రేగొండ మండలంలోని బాగిర్దిపేట, చిన్నకోడెపాక, దామరంచపల్లె, నిజాంపల్లె, కనిపర్తి, పొనగండ్ల గ్రామాల్లో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించగా ప్రత్యేకాధికారి సామేల్, ఎంపీడీవో సురేందర్, తహసీల్దార్ సత్యనారాయణస్వామి పర్యవేక్షించారు. టేకుమట్ల మండలంలోని ఆయా గ్రామాల్లో అధికారులు అర్జీలు స్వీకరించారు. ఎంపీడీవో అనిత, తహసీల్దార్ మంజుల, ఎంపీవో సురేశ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యదర్శులు పాల్గొన్నారు. గణపురం మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం ప్రజా పాలన కొనసాగగా, అధికారులు, ప్రజాప్రతినిధులు దరఖాస్తులు స్వీకరించారు. చిట్యాల మండలంలోని కొత్తపేట, బావుసింగ్‌పల్లి గ్రామాల్లో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించగా, ఎంపీవో రామకృష్ణ పర్యవేక్షించారు. శుక్రవారం 1,271 అర్జీలు స్వీకరించినట్లు ఎంపీడీవో రామయ్య తెలిపారు. అలాగే ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలోని పస్రా సమీపంలోని దేవునిగుట్ట గ్రామాన్ని శుక్రవారం తాడ్వాయి మండల ప్రత్యేకాధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య సందర్శించి అభయ హస్తం దరఖాస్తు ప్రక్రియను పరిశీలించారు. ఆయన వెంట సర్పంచ్ రాము, కార్యదర్శి పూనెం శరత్‌బాబు ఉన్నారు. వెంకటాపురం (నూగూరు) మండలంలోని పలు గ్రామాల్లో అర్జీలు స్వీకరించగా తహసీల్దార్ సమ్మయ్య, ఎంపీడీవో అడ్డూరి బాబు, ఎంపీవో హనుమంతరావు పర్యవేక్షించారు. మంగపేట మండలంలోని రాజుపేట, మంగపేట, తిమ్మంపేట గ్రామాల్లో అధికారులు దరఖాస్తులను స్వీకరించగా మండల ప్రత్యేకాధికారి తుల రవి, తహసీల్దార్ వీరస్వామి, ఎంపీడీవో ఆలేటి సుదర్శన్, ఎంపీవో మమత పర్యవేక్షించారు. వెంకటాపూర్ మండల కేంద్రంలో 1,024, రాజేశ్వర్‌రావుపల్లిలో 142, పాపయ్యపల్లిలో 380, తిమ్మాపూర్‌లో 175, తొర్రచింతలపాడు, రోలుబండ గొత్తికోయగూడెంలో 25 అర్జీలు స్వీకరించినట్లు మండల ప్రత్యేకాధికారి పిల్లి శ్రీపతి, తహసీల్దార్ శివకుమార్ తెలిపారు. ఎంపీడీవో శ్రీనివాస్, ఎస్సై చల్లా రాజు, సర్పంచ్ మెడబోయిన అశోక్, నాయకులు మిల్కూరి అయిలయ్య, శ్రీను, కార్యదర్శులు పాల్గొన్నారు.

భూపాలపల్లిలో 16,600 దరఖాస్తుల స్వీకరణ

భూపాలపల్లి రూరల్, జనవరి 5 : భూపాలపల్లి జిల్లాలో శుక్రవారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభల్లో 16,600 దరఖాస్తులు స్వీకరించినట్లు కలెక్టర్ భవేశ్ మిశ్రా ఒక ప్రకటనలో తెలిపారు. భూపాలపల్లి మండలంలో 1,629, చిట్యాలలో 1,532, గణపురంలో 1,064, కాటారంలో 645, మహదేవ్‌పూర్‌లో 764, మల్హార్‌లో 1,343, మొగుళ్లపల్లిలో 1,103, మహాముత్తారంలో 961, రేగొండలో 4,461, పలిమెలలో 244, టేకుమట్లలో 1,513, భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో 1,341 దరఖాస్తులను ప్రజలు సమర్పించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

గోవిందరావుపేట : దరఖాస్తులను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో అప్పయ్య

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- పేదలకు న్యాయం జరిగేలా చూడాలి
- 58, 59 జీవో కింద నిర్మించుకున్న ఇండ్లను రెగ్యులర్ చేయాలి
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

కృష్ణకాలనీ, జనవరి 5 : భూపాలపల్లి మున్సిపాలిటీలోని పేద ప్రజలకు న్యాయం జరిగేలా అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సూచించారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే తొలుత కౌన్సిలర్లను పరిచయం చేసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ సీఎస్సార్, డీఎంఎఫ్‌టీ నిధులను మున్సిపాలిటీలోనే ఖర్చు చేయాలన్నారు. సింగరేణి కార్మికుల పిల్లలకు మెడికల్ కాలేజీలో సీటు కేటాయించేందుకు 5 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, అలాగే సంస్థ నుంచి మెడికల్ కాలేజీ అభివృద్ధికి రూ. 500 కోట్లు ఇప్పించాలని సూచించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి మిషన్ భగీరథ నీళ్లు అందేలా చూడాలన్నారు. 58, 59 జీవో కింద నిర్మించుకున్న ఇండ్లను రెగ్యులర్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపాలిటీలోని వార్డుల్లో ఎప్పటికప్పుడు పారిశుధ్య చర్యలు చేపట్టాలని సూచించారు.

అధికారులపై ఫైర్

గత సమావేశంలోని ఎజెండా పనులు ఎంతవరకు జరిగాయో తెలపాలని సభ్యులు సంబంధిత శాఖల అధికారులను ప్రశ్నించారు. అదేవిధంగా మిషన్ భగీరథ అధికారుల తప్పిదాలను సైతం లేవనెత్తారు. అధికారుల దగ్గర సరైన సమాధానం లేకపోవడంతో ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు ఆయా శాఖల అధికారులపై మండిపడ్డారు. వార్డుల్లో పెండింగ్‌లో ఉన్న మిషన్ భగీరథ పనులను వారం రోజుల్లో పూర్తి చేయాలన్నారు. సమావేశాలు తూతూ మంత్రంగా ఉండొద్దని, పక్కా ఎజెండాతో నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ అనిల్ కుమార్‌కు సూచించారు. ఇక నుంచి మున్సిపల్ సమావేశాలకు జిల్లాస్థాయి అధికారులు హాజరయ్యేలా చూడాలని కమిషనర్‌ను ఆదేశించారు. అధికారులు నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని, మున్సిపాలిటీ అభివృద్ధికి అవసరమైతే గణపురం మండలంలోని చెల్పూర్ గ్రామాన్ని సైతం విలీనం చేద్దామన్నారు. అలాగే ప్రజాప్రతినిధులు పార్టీలకతీతంగా అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. సమావేశంలో ఫ్లోర్ లీడర్ గండ్ర హరీశ్‌రెడ్డి, కౌన్సిలర్లు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

డబుల్ ఇండ్లకు పట్టాలివ్వాలి

గత అక్టోబర్‌లో తమకు కేటాయించిన డబుల్ బెడ్రూం ఇండ్లకు పట్టాలివ్వాలని లబ్ధిదారులు శుక్రవారం భూపాలపల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుకు వినతిపత్రం అందజేశారు. అలాగే అధికారులు రీ సర్వే చేస్తున్నారని, అర్హులైన తమకు ఇండ్లు కేటాయించి, పట్టాలివ్వాలని కోరారు. రీ సర్వే చేసినా అర్హులకు అన్యాయం చేయబోమని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో తిరుపతమ్మ, లత, కిరణ్, తిరుపతి, కుమ్మరి మంజుల, శారదతో పాటు 200 మంది ఉన్నారు.

సొంత ఊరిలో మంత్రికి ఘన స్వాగతం

తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకున్న సీతక్క

ములుగు రూరల్, జనవరి 5 : మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం సీతక్క తొలిసారి తన స్వగ్రామం జగ్గన్నపేటకు శుక్రవారం చేరుకోగా ఆమెకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీతక్క తన తల్లిదండ్రులకు నమస్కరించి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం గ్రామ దేవతలకు పూజలు నిర్వహించారు. అనంతరం సన్మాన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ తాను పుట్టిన జగ్గన్నపేట గ్రామ రుణం తీర్చుకుంటానన్నారు. గ్రామాన్ని అభివృద్ధి చేసే బాధ్యత తనపై ఉందని, ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయనని, ములుగు ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి సూర్య, నాయకులు రాంరెడ్డి, రాజేందర్‌గౌడ్,



తల్లిదండ్రులతో మంత్రి సీతక్క

రవిచందర్, వెంకన్న, చాంద్‌పాషా, శ్యామ్, సదానందం, వెంకన్న, రవళిరెడ్డి పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి

ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్లను మంత్రి సీతక్క శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి దృష్టికి పలు సమస్యలను వారు తీసుకొని వెళ్లగా పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సతీశ్‌కుమార్, మధుసూదన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీతక్కను కలిసిన జర్నలిస్టులు

మంత్రి సీతక్కను ములుగు, వెంకటాపూర్ మండలాల జర్నలిస్టులు శుక్రవారం తన క్యాంప్ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా వారు జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం తరపున కృషి చేయాలని సీతక్కను కోరారు. మంత్రి మాట్లాడుతూ జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలను అందించడంతో పాటు వారి సంక్షేమానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో జర్నలిస్టులు షఫీ అహ్మద్, బేతి సతీశ్‌యాదవ్, జాలిగం శ్రీనివాస్, పిట్టల మధుసూదన్, దూడబోయిన రాకేశ్‌యాదవ్, గుర్రం శ్రీధర్, సుంకరి సంపత్, సునీల్, మురళి, సృజన్, సుమన్, వెంకన్న, హరీశ్ పాల్గొన్నారు.

వైద్యశాలల్లో ప్రసవాలు జరగాలి

ఏటూరునాగారం, జనవరి 5 : మారుమూల గిరిజన గ్రామాల్లో వైద్యం అందించాలని, వైద్యశాలల్లోనే ప్రసవాలు జరిగేలా చూడాలని ఐటీడీఏ డిప్యూటీ డీఎంహెచ్‌వో క్రాంతి కుమార్ కోరారు. స్థానిక ఐటీడీఏ పరిధిలోని మండలాలకు చెందిన మొబైల్ బృందాల వైద్యులతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెలా నిర్వహించే టూర్ ప్రోగ్రాంను ముందస్తుగా అందజేయాలని సూచించారు. ప్రతి రోజూ ఒకటి కంటే ఎక్కువ వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. సమావేశంలో మెడికల్ ఆఫీసర్లు నాగ అన్వేశ్, కే విక్రమ్, గిరిబాబు, సాయినాథ్, దేవేందర్, సుగంధిని, స్టాఫ్ నర్సులు అమరావతి, మమత, శిరీష, వసంత, స్వప్న, రజిత, వేదవతి, ప్రోగ్రాం మేనేజర్ మహేందర్, సంతోశ్‌కుమార్ పాల్గొన్నారు.

బంజారాలకు మంత్రి పదవి ఇవ్వాలి

కృష్ణకాలనీ, జనవరి 5 : కాంగ్రెస్ ప్రభుత్వం బంజారాలకు మంత్రి పదవి ఇవ్వాలని సేవాలాల్ సేన భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు భూక్యా సురేశ్‌నాయక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో వినతి పత్రాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుకు అందజేశారు. ఈ సందర్భంగా సురేశ్‌నాయక్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించి, కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించాలన్నారు. ఆయన వెంట వాలూ నాయక్, శారదాబాయి, కీర్తీబాయి, రాజ్‌కుమార్ నాయక్, రూప్‌సింగ్ నాయక్, మధూకర్ నాయక్, రఘురాం నాయక్, రాజు నాయక్, సారమ్మ తదితరులున్నారు.

'ఎంపీడీవో శ్రీధర్ మృతి బాధాకరం'

మంగపేట, జనవరి 5 : మంగపేట ఎంపీడీవో శ్రీధర్ మృతి బాధాకరమని ములుగు డీపీవో వెంకయ్య అన్నారు. ఈనెల 3న ఎంపీడీవో గుండెపోటుతో మృతి చెందగా, ఆయన స్వగ్రామమైన ఖమ్మం జిల్లా మధిరలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీపీవోతో పాటు పలువురు అధికారులు పాల్గొని ఎంపీడీవో మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, మండల ప్రత్యేకాధికారి తుల రవి, జడ్పీ సీఈవో ప్రసూనా రాణి, తహసీల్దార్ వీరస్వామి, ఎంపీడీవో ఆలేటి సుదర్శన్, ఎంపీవో శ్రీకాంత్, ఏపీవో సునీత, తోట రమేశ్, పల్లిపల్లి శివప్రసాద్, కోడం బాలకృష్ణ, ప్రవీణ్ కుమార్, ఇక్బాల్, సత్యనారాయణ, విజయ, కుమార్ పాల్గొన్నారు.

లక్ష్యాన్ని చేరేందుకు ఉద్యోగులు కృషి చేయాలి

భూపాలపల్లి రూరల్, జనవరి 5 : బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని చేరేందుకు ఉద్యోగులందరూ కృషి చేయాలని భూపాలపల్లి సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాస్‌రావు అన్నారు. శుక్రవారం జీఎం కార్యాలయంలో సింగరేణి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎం వెంకటయ్య, డీజీఎం అజ్మీరా తుకారాం, ఏరియా ఇంజినీర్ రామకృష్ణారెడ్డి, ఫైనాన్స్ మేనేజర్ సురేఖ, ఎస్టేట్ మేనేజర్ కుమారస్వామి, సివిల్ ఇంజినీర్ బాలరాజు, డీవైపీఎం శ్యామ్ ప్రసాద్, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

భక్తాంజనేయ స్వామి ఆలయ కమిటీ ఎన్నిక

టేకుమట్ల, జనవరి 5 : మండల కేంద్రంలోని భక్తాంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధి కమిటీని శుక్రవారం సర్పంచ్ సరోత్తంరెడ్డి, భక్తులు, గ్రామ పెద్దలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దాసరి రాజయ్య, ఉపాధ్యక్షులుగా కొయ్యల చిరంజీవి, పెండ్యాల శ్రీనివాసాచారి, బొడ్డు సదానందం, మేకల సదయ్య, భూపతి విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శిగా రేణుకుంట్ల శ్రీధర్, కోశాధికారిగా ఎలబోయిన రాజేందర్, ప్రచార కార్యదర్శిగా బూస సమ్మయ్య, సంయుక్త కార్యదర్శిగా బండి మహేందర్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ త్రిపాఠి, పీవో అంకిత్

మేడారం పనుల పరిశీలన

తాడ్వాయి, జనవరి 5 : మేడారం పరిసరాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఏటూరునాగారం ఐటీడీఏ పీవో అంకిత్ శుక్రవారం పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని వారు అధికారులను ఆదేశించారు. వారివెంట పంచాయతీ రాజ్ ఈఈ అజయ్‌కుమార్, ఆర్ అండ్ బీ డీఈ రఘువీర్, ఏపీవో వసంతరావు, ఇతర అధికారులున్నారు.

జీవోటీ పనులు ప్రారంభం

మేడారం జాతరకు వచ్చే భక్తులకు తాగు నీటిని అందించేందుకు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పనులను ప్రారంభించారు. శుక్రవారం జంపన్నవాగులోని ఇన్ ఫిల్టరేషన్ బావుల్లో పూడికతీత చేపట్టారు. జాతర పరిసరాల్లోని పంట పొలాల్లో భక్తులకు తాగునీటిని సరఫరా చేసేందుకు బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్‌ను ఏర్పాటు చేస్తున్నారు.

జగ్గన్నపేట అంగన్‌వాడీ కేంద్రం సందర్శన

ములుగు రూరల్ : ములుగు మండలంలోని జగ్గన్నపేట అంగన్‌వాడీ కేంద్రాన్ని శుక్రవారం జిల్లా సంక్షేమ అధికారి ప్రేమలత, డీఆర్డీవో నాగపద్మజతో కలిసి కలెక్టర్ ఇలా త్రిపాఠి సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని సమస్యలను గుర్తించి, అవసరమైన మరమ్మతులు చేయించాలని వెల్ఫేర్ అధికారికి సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ నూనేటి సువర్ణా సాంబయ్య, కార్యదర్శి, ఐసీడీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలలో బోధనను మెరుగుపర్చాలి

ములుగు రూరల్, జనవరి 5 : గిరిజన సంక్షేమ శాఖ ద్వారా కొనసాగుతున్న ఆశ్రమ పాఠశాలల్లో విద్యా బోధనను మెరుగుపర్చాలని గిరిజన పాఠశాలల ప్యానల్ కమిటీ అధ్యక్షుడు కల్తీ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం రాయినిగూడెం ఆశ్రమ పాఠశాలలో ప్యానల్ బృందం ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించింది. పాఠశాల నిర్వహణతో పాటు నాణ్యమైన విద్యనందించి ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వజ్జ నారాయణ, సమ్మయ్య, కృష్ణ, బుచ్చయ్య, వేణు, రాఘవరావు, విజయ లలిత, రఘు శర్మ, లక్ష్మయ్య, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

తప్పిపోయిన మహిళలను కాపాడిన పోలీసులు

గణపురం, జనవరి 5 : మండలంలోని మైలారం అటవీ ప్రాంతంలో తప్పిపోయిన ఇద్దరు మహిళలను శుక్రవారం పోలీసులు కాపాడారు. ఎస్సై మచ్చ సాంబమూర్తి కథనం ప్రకారం.. మైలారంలో జరిగిన శుభ కార్యానికి మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన మతిస్థిమితం లేని కొనుకటి వెంకటమ్మ, కొనుకటి మంజుల రెండు రోజుల క్రితం వచ్చారు. శుక్రవారం వారు బహిర్భూమికని సమీప అడవిలోకి వెళ్లి దారితప్పారు. వారు ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు. వెంటనే స్పందించిన ఎస్సై సాంబమూర్తి డ్రోన్ కెమెరాతో గాలించారు. ఎట్టకేలకు గాంధీనగర్ సమీపంలో కనుగొని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయం

ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ శబరీష్

ములుగు, జనవరి 5 (నమస్తే తెలంగాణ) : పోలీస్ అధికారులు శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేయాలని, రాబోయే మేడారం మహా జాతరను విజవయంతంగా పూర్తి చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలని ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ పీ శబరీష్ అన్నారు. జిల్లా ఎస్పీగా నియామకమైన ఆయన శుక్రవారం జిల్లా కేంద్రంలోని తన చాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. ముందుగా ములుగులోని గట్టమ్మ దేవాలయాన్ని సందర్శించి అమ్మవారికి మొక్కులు చెల్లించారు. ఎస్పీకి ఓఎస్డీ అశోక్‌కుమార్, అదనపు ఎస్పీ సదానందం, ఏటూరునాగారం ఏఎస్పీ సంకీర్త్ పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్పీ పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో ప్రజల రక్షణ కోసం పోలీస్ అధికారులు ఎల్లవేళలా పనిచేయాలన్నారు. మేడారం జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని పనిచేయాలని ఎస్పీ సూచించారు.

ఎస్పీకి స్వాగతం పలుకుతున్న ఓఎస్డీ అశోక్‌కుమార్

ప్రార్థనకు తప్పకుండా హాజరు కావాలి

ములుగు అడిషనల్ కలెక్టర్ శ్రీజ

ఏటూరునాగారం, జనవరి 5 : ఉపాధ్యాయులు ప్రార్థన సమయానికి పాఠశాలలకు తప్పక హాజరుకావాలని ములుగు అదనపు కలెక్టర్ శ్రీజ సూచించారు. శుక్రవారం ఆమె స్థానిక ప్రాథమికోన్నత, కస్తూర్బా పాఠశాలలను తనిఖీ చేశారు. ఉదయం విద్యార్థులకు అందిస్తున్న అల్పాహారాన్ని పరిశీలించారు. పాఠశాలలో నలుగురు ఉపాధ్యాయులుండగా వారిలో హేమలత ప్రార్థన సమయం వరకు హాజరు కాని విషయాన్ని గుర్తించి, తప్పక వచ్చేలా చూడాలని రిజిస్టర్‌లో లిఖిత పూర్వకంగా పేర్కొనడంతో పాటు ఎంఈవోకు ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులతో కలిసి ప్రార్థనలో పాల్గొన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కేజీబీవీ పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. కిచెన్, స్టోర్ రూం, పాఠశాల పరిసరాలను పరిశీలించి రిజిస్టర్లను తనిఖీ చేశారు.

ఔషధ విక్రయాల్లో నిబంధనలు పాటించాలి

ములుగు జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పీ పావని

ములుగు రూరల్, జనవరి 5 : మెడికల్ షాపుల నిర్వాహకులు ఔషధాల విక్రయాల్లో నిబంధనలు పాటించాలని ములుగు జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పీ పావని అన్నారు. శుక్రవారం ఆమె జిల్లాలోని మెడికల్ షాపుల యజమానులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినియోగదారులకు బిల్లులు తప్పనిసరిగా అందించాలన్నారు. షెడ్యూల్-హెచ్ మందులను అర్హత కలిగిన వైద్యుడి ప్రిస్క్రిప్షన్ లేకుండా విక్రయించొద్దని సూచించారు. మత్తు మందులను సైతం రిజిస్టర్డ్ డాక్టర్ చిట్టీ లేకుండా ఇవ్వకూడదన్నారు. నార్కోటిక్ మందుల అమ్మకాల్లో నిబంధనలు పాటించాలని తెలిపారు. గడువు దాటిన మందులను ధ్వంసం చేయాలని సూచించారు. మేడారానికి వచ్చే భక్తులకు మందులు విక్రయించే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ములుగు జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ బాధ్యులు, మెడికల్ షాపుల యజమానులు పాల్గొన్నారు.

గ్రూప్స్ ఫౌండేషన్ కోర్సుకు ఉచిత శిక్షణ

భూపాలపల్లి రూరల్, జనవరి 5 : గ్రూప్ 1, 2, 3, 4 ఫౌండేషన్ కోర్సుకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ పీవీ ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భూపాలపల్లి, వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జనగామ జిల్లాలకు చెందిన అభ్యర్థులు ఈ నెల 8 నుంచి 20 వరకు www. tsbcstudycircle.cgg.gov.inలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.5 లక్షలలోపు ఉండాలని, రిజర్వేషన్, డిగ్రీలో వచ్చిన మార్కుల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుందని తెలిపారు. పూర్తి వివరాలకు 0870-2571192, 040-24071178, 040-27077929 నంబర్లను సంప్రదించాలని ఆయన సూచించారు.

భూపాలపల్లిలో విద్యార్థులతో కలిసి ర్యాలీ తీస్తున్న పోలీసులు

యువత డ్రగ్స్ బారిన పడొద్దు

- జిల్లా అడిషనల్ ఎస్పీ నరేశ్‌కుమార్
- అవగాహన ర్యాలీలు

కృష్ణకాలనీ/మహదేవపూర్ (కాటారం)/గణపురం, జనవరి 5 : యువత డ్రగ్స్ బారిన పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అడిషనల్ ఎస్పీ ఏ నరేశ్‌కుమార్, కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాల మేరకు కళాశాలలు, పాఠశాలల విద్యార్థులతో జిల్లా కేంద్రంతో పాటు కాటారంలో యాంటీ డ్రగ్స్ ర్యాలీ నిర్వహించి, ప్రధాన కూడలిలో మానవహారం ఏర్పాటు చేసి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ వినియోగం ప్రాణాంతకమన్నారు. మాదక ద్రవ్యాలు రవాణా చేసినా, విక్రయించినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా డ్రగ్స్ సేవిస్తున్నట్లు, విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారమివ్వాలని సూచించారు. కార్యక్రమంలో భూపాలపల్లి, కాటారం సీఐలు రాంనర్సింహారెడ్డి, రంజిత్‌రావు, ఎస్సైలు శ్రావణ్ కుమార్, సంధ్యారాణి, శ్రీలత, శ్రావణ్, అభినవ్, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. అలాగే గణపురం, మహదేవపూర్ మండల కేంద్రాల్లో ఎస్సైలు మచ్చ సాంబమూర్తి, రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమాల్లో పోలుసాని లక్ష్మీనర్సింహారావు, ఉప్పలయ్య, దుర్గయ్య, సతీశ్‌కుమార్, భరత్‌కుమార్, కుమారస్వామి, రమేశ్, శ్రీనివాస్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంబీఏలో భార్గవికి గోల్డ్ మెడల్స్

భూపాలపల్లి రూరల్, జనవరి 5 : హైదరాబాద్ జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ కళాశాలలో ఎంబీఏ చదువుతున్న భూపాలపల్లి మండలం వజినేపల్లికి చెందిన బెల్లం భార్గవి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి క్యాంపస్, యూనివర్సిటీ టాపర్‌గా రెండు గోల్డ్ మెడల్స్ సాధించింది. శుక్రవారం చైర్మన్ సోమనాథ్, వైస్ చైర్మన్ నరసింహారెడ్డి యూనివర్సిటీ ఆడిటోరియంలో భార్గవికి పతకకాలు అందజేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు బెల్లం తిరుపతి-సౌజన్య, అధ్యాపకులు భార్గవిని అభినందించారు.

'ప్రజా పాలన' అర్జీలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

- తప్పులు దొర్లకుండా చూడాలి
- దరఖాస్తులను జీపీల్లో భద్రపర్చాలి
- ములుగు, భూపాలపల్లి కలెక్టర్లు ఇలా త్రిపాఠి, భవేశ్ మిశ్రా
- డాటా ఎంట్రీ